
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.2, కనిష్ఠం 21.3

నిజామాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 9 డిసెంబరు 2024

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగరంలో వినాయక్‌నగర్ 33/11కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9నుంచి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్1 ఏడీఈ ఆర్.చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక్‌నగర్, 100 ఫీట్‌రోడ్, ఓల్డ్‌హౌజింగ్ బోర్డుకాలనీ, కోటగల్లి, గాయత్రీనగర్, చంద్రనగర్, న్యాల్‌కల్‌రోడ్, శ్రీనగర్, పూలాంగ్, గోల్‌హనుమాన్, ఆకుల పాపయ్యరోడ్, గూడెం, తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.



7

వసతి గృహాలపై పట్టింపేదీ!?

- సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులు
- దుప్పట్లు, స్వెటర్లు అందించకపోవడంతో ఇబ్బందులు

మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష

- అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మహాపడిపూజ
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



7

జిల్లా సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్తాం..



- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- నియోజకవర్గ సమస్యలను సభలో ప్రస్తావిస్తామన్న జిల్లా ఎమ్మెల్యేలు
- సమస్యలకు పరిష్కారం, అభివృద్ధి పనుల కోసం నిధులు తెస్తామన్న ప్రజాప్రతినిధులు
- ప్రతిపక్ష ఎమ్మెల్యే నియోజకవర్గాలకు ప్రాధాన్యతివ్వాలంటున్న నేతలు

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో అభివృద్ధితోపాటు నియోజకవర్గాలకు చెందిన పలు అంశాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చర్చించనున్నారు. జిల్లా అభివృద్ధితో పాటు ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టి సభ దృష్టికి తీసుకువెళ్లేందుకు అధికార ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు. తమకు అవకాశం వస్తే నియోజకవర్గ సమస్యలతోపాటు పెండింగ్ సమస్యలపై చర్చిస్తామని చెప్తున్నారు. నియోజకవర్గాల్లో రోడ్లు, ప్రాజెక్టులు, కాల్వలు, పాఠశాలలు, డ్రైనేజీలతోపాటు ఆసుపత్రులు వంటి అంశాలపై చర్చించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు రాబట్టే ప్రయత్నాలు చేయనున్నారు. కొచ్చన్ అవర్‌తోపాటు జీరో అవర్‌లో నియోజకవర్గ అంశాలను చర్చించేందుకు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు.

- నిజామాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై చర్చిస్తా..

- పి.సుదర్శన్‌రెడ్డి, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే



ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికాలంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను చేపట్టాం. బోధన్ షుగర్‌ఫ్యాక్టరీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. దీనిపై అసెంబ్లీలో చర్చిస్తాం. ఇప్పటికే ఫ్యాక్టరీకి సంబంధించి బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించింది. పాఠశాలలు, రోడ్ల అభివృద్ధిపై దృష్టిపెట్టాం. సాగునీటి కోసం అలీసాగర్‌కు రూ. 22.86 కోట్లను మంజూరుచేశాం. రైతులను చెరుకు పండించేందుకు ప్రోత్సహిస్తున్నాం. రోడ్లు, పాఠశాలలకు, ఇతర పనులకు రూ.కోట్ల నిధులను తీసుకువస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు అయ్యేలా చూశాం. బోధన్ నియోజకవర్గంలో ప్రధాన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తా. జిల్లా అభివృద్ధికి పూర్తిస్థాయిలో ప్రాధాన్యతను ఇచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. సాగునీటి పనులకు ప్రాధాన్యతను ఇవ్వడంతోపాటు ప్రభుత్వ పథకాలు అమలయ్యే విధంగా చూస్తున్నాం. రైతులను ఆదుకునేలా ప్రయత్నాలను చేస్తున్నాం. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నిధులు మంజూరు అయ్యే విధంగా ప్రయత్నాలు చేస్తాం.

నిలిచిన పనులను పూర్తి చేయాలని కోరుతాం..

- వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే



నియోజకవర్గంలో ఆగిన పనులన్నీ పూర్తిచేయాలని కోరుతాం. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను రద్దుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 21పనులు ఏడాదికాలంగా కొనసాగడం లేదు. వారిని త్వరగా పూర్తిచేయాలి. భీంగల్ 100 పడకల ఆసుపత్రి పనులు జాప్యమవుతున్నాయి. వాటిని త్వరగా పూర్తిచేయాలని కోరుతాను. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మార్చాలని కోరుతాను. మోర్తాడ్‌లో గల్ఫ్‌కార్మికుల కోసం మంజూరైన న్యాక్ బిల్డింగ్ పనులు ప్రారంభించాలని కోరుతా. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు, కులసంఘ భవనాలు, దేవాలయాల పనులను మంజూరు చేయగా వాటిని రద్దుచేశారు. వాటిని తిరిగి ప్రారంభించాలని కోరుతా. వేల్పూర్, కమ్మర్‌పల్లి జూనియర్ కాలేజీల మంజూరు రోడ్ల పనులను పూర్తి చేయాలని సభ దృష్టికి తీసుకువెళ్తాను.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

- పైడి రాకేష్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే



రాష్ట్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తోంది. దక్షిణ తెలంగాణకే ఎక్కువగా (మిగతా 8వ పేజీలో..)



- జీపీలు, మున్సిపాలిటీలలో మొదలైన ఇందిరమ్మ ఇళ్ల సర్వే
- ప్రజాపాలనలో వచ్చిన 2,34,623 దరఖాస్తులను పరిశీలించనున్న అధికారులు
- వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఎంపిక
- నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనున్న ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయలను అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం

అర్హుల ఎంపికకు పకడ్బందీగా సర్వే!

నిజామాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు జిల్లాలో అర్హుల ఎంపిక సర్వే మొదలైంది. ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను పరిశీలిస్తున్నారు. పేదల వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారు. ఇందిరమ్మ యాప్‌లో వివరాల ఆధారంగా వెరిఫికేషన్ పూర్తి చేస్తున్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో వెరిఫి కేషన్ పూర్తయిన తర్వాత లబ్ధిదారులను ఎంపిక చే యనున్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో వెరిఫికేషన్ చేయడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలీజెన్స్ ద్వారా ఆ వివరాలను పరిశీలిస్తారు. గతంలో లబ్ధిపొందిన వివరాలతో పాటు వాహనాలు, ఇతర ఆస్తులు ఉన్న వారిని మినహాయిస్తారు. అర్హులైన వారిని గుర్తించి ఈ ఇళ్లను మంజూరు చేయనున్నారు. లబ్ధిదారులు ఇళ్లను నిర్మాణం చేసుకునేందుకు నిధులను మంజూరు చేస్తారు. మూడు విడతల్లో ఎంపికైన లబ్ధిదారులకు ఈ నిధులను అందిస్తారు. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఇళ్లను పర్యవేక్షిస్తారు.

లక్షల్లో దరఖాస్తులు..

జిల్లాలో ప్రజాపాలన సమయంలో దరఖాస్తులు లక్షల్లో రాగా ఇళ్ల కోసం ఆప్షన్ ఇచ్చిన దరఖాస్తులనే ప్రస్తుతం పరిశీలిస్తారు. జిల్లాలో మొత్తం 2లక్షల 34,623 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసుకున్నారు. ప్రజాపాలనలో వచ్చిన ఈ దరఖాస్తుల్లో మున్సిపాలిటీల పరిధిలో 34,302మంది ఇళ్ల కోసం దరఖాస్తులు ఇచ్చారు. గ్రామ, వార్డులలో ఇచ్చిన దరఖాస్తులను ప్రస్తుతం కొత్తగా విడుదల చేసిన ఇందిరమ్మ యాప్ ద్వారా పరిశీలిస్తారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీలు, నిజామాబాద్ నగర కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో ఈ సర్వేను నిర్వహిస్తారు. ఈ సర్వే కోసం గ్రామ పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులను సర్వేయర్‌గా నియమించారు. మున్సిపాలిటీలో వార్డు అధికారి, బిల్ కలెక్టర్లను సర్వే కోసం నియమించారు. వీరి ఆధ్వర్యంలోనే ఈ సర్వేను జిల్లాలో మొదలుపెట్టారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ సర్వేను ప్రారంభించారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో ఈ సర్వేను చేపట్టగా ఇందిరమ్మ యాప్ ద్వారా దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. వారి వివరాలను నమోదు చేస్తున్నారు. జిల్లాలో యాప్‌లోని దరఖాస్తు ఆధారంగా ఇంటిలో ఎంత మంది నివసిస్తున్నారు, వారికి సొంత ఇళ్లు ఉందా, ఉంటే ఆ ఇళ్లు సిమెంట్‌తో కట్టిందా, రేకుల ఇళ్లా లేదా పెంకుటిల్లా అనే వివరాలను పరిశీలిస్తున్నారు. కుటుంబంలోని పిల్లలకు పెళ్లిళ్లు అయితే వారికి ఇళ్లు లేకపోతే దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఆ వివరాలను నమోదు చేస్తున్నారు. వారికి ఇంటి స్థలం ఉంటే అక్కడికి వెళ్లి అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా యాప్‌లో నమోదుచేస్తున్నారు. కనీసం 400 అడుగుల ఇళ్లు నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద ఇవ్వనుండటంతో సొంతజాగాలకు సంబంధించిన ఫొటోలను కూడా నమోదుచేస్తారు. ఇందిరమ్మ ఇళ్ల నిబంధనల ప్రకారం వెరిఫికేషన్‌ను పూర్తిచేస్తారు. ఆ వివరాలను కొత్తగా విడుదల చేసిన ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేస్తారు. జిల్లాలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల వెరిఫికేషన్ మొత్తం పూర్తయిన తర్వాత లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఇందిరమ్మ దరఖాస్తులు చేసిన వారిలో అర్హులు లేకున్నా, తెల్లరేషన్‌కార్డు ఉండి ఆస్తులు ఎక్కువగా ఉన్నా, ఇల్లు ఉన్నా పథకానికి అర్హులు కారు. వీరు వెరిఫికేషన్ పూర్తిచేసిన తర్వాత కొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటిలీజెన్స్‌తో దరఖాస్తుల వివరాలను పరిశీలిస్తారు. ఎవరైనా పూర్తి వివరాలు ఇవ్వకుండా ఉన్న గతంలో ఇందిరమ్మ పథకం కింద లబ్ధిపొందిన వారిని మినహాయిస్తారు. తెల్లరేషన్‌కార్డు ఉండి ఆర్థికంగా స్థితిమంతులు ఉంటే వారికి అవకాశం ఇవ్వరు. ఇందిరమ్మపథకం నిబంధనల ప్రకారం అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేస్తారు. ఇందిరమ్మ యాప్ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయడంతోపాటు నమోదుచేసిన వివరాల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల ఎంపికలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతోపాటు (మిగతా 8వ పేజీలో..)



పిప్రి గ్రామంలో సర్వే చేస్తున్న అధికారులు



ఫత్తేపూర్‌లో సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

ఏడాది పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు

- రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



పొతంగల్‌లో 108 వాహనాన్ని ప్రారంభిస్తున్న పోచారం



చందూర్‌లో అంబులెన్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కోటగిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు అందించిందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పొతంగల్ మండలకేంద్రంలో ఆదివారం 108 అంబులెన్స్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు విద్య, వైద్యపరంగా ఎంతో కృషి చేస్తోందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఆసుపత్రుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రులను ఏర్పాటుచేశామన్నారు. కోటగిరి, వర్నిలో సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఆసుపత్రుల నిర్మాణం శరవేగంగా సాగుతుందన్నారు. రోడ్డుప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 108సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పొతంగల్‌తో పాటు రుద్రూరు మండలానికి 108 సేవలు ఉపయోగపడతాయన్నారు. 108సేవలను ప్రజలు వినియోగించాలనిసూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఏ ఎంసీ చైర్మన్ హన్మంతు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రుద్రూరులో..

రుద్రూరు మండలకేంద్రంలోనూ 108 సేవలను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. 108 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసులబాలరాజు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

చందూర్‌లో..

మోస్రా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజలు మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఎవరికి అంబులెన్సు అవసరం రాకూడదని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చందూర్ మండల కేంద్రంలో పల్లె దవాఖాణాకు నూతనంగా మంజూరైన అయిన అంబులెన్సును ఎర్రజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు గురైనప్పుడు వెంటనే వైద్యసేవలు అందేలా అంబులెన్సులు ఉపయోగపడతాయని అన్నారు. పల్లెదవాఖానాలో ఆరోగ్య సిబ్బంది వివరాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. చందూర్ మండలం అదృష్ట మండలమని కొత్త మండలంలో అన్నివసతులు, కార్యాలయాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యపరంగా ఆసుపత్రులకు అన్నిరకాల రోగాలకు సంబంధించిన మందులను, వైద్యులను ఏర్పాటు చేసిందని తెలిపారు. చందూర్‌లో త్వరలో 30పడకల ఆసుపత్రి నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అంబర్ సింగ్, ప్యారం అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు కర్లం సాయిరెడ్డి, లక్మాపూర్, సత్యనారాయణ, దేవిసింగ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మూడ్ కవిత అంబర్ సింగ్, మాజీ ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి, రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

రాజ్యాధికారం లేకుంటే విలువలు ఉండవు

● రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్



ఐలాపూర్‌లో ఈరవత్రి అనిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న పద్మశాలి యువకులు

నందిపేట, డిసెంబరు 8: ప్రస్తుత సమాజంలో రాజ్యాధికారం లేకుంటే ఎవరికి విలువలు ఉండవని రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం నందిపేట మండలంలోని ఐలాపూర్ గ్రామంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఈరవత్రి అనిల్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పద్మశాలి కులానికి చెందిన కొండ లక్ష్మణ్ బాపూజీ, సిర్పూర్ యాదయ్యలు పోరాటం చేశారని, అయినప్పటికి మనకు ఎందులో భాగస్వామ్యం లేదని అనిల్ ప్రశ్నించారు. అందుకే పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మనకులస్తులు ఆర్థికంగా వెనక బడిన విషయం వాస్తవేనన్నారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో ఒక్క నోటిఫికేషన్ విడుదల కాలేదని, కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఏడాది పాలనలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చిందని రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తెలిపారు. కుల గణన తర్వాత బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయని పేర్కోన్నారు. అనంతరం సంఘం భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈరవత్రి అనిల్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అవదూత నర్సయ్య, యూత్ అధ్యక్షులు నవీన్, కోశాధికారి పిస్క కుశాల్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల మహిళ కమిటీ ఎన్నిక



ఎమ్మార్పీఎస్ మండల మహిళా కమిటీ సభ్యులు

నవీపేట,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ మండల మహిళ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలిగా సాయమ్మ, ఉపాధ్యక్షురాలిగా మల్లమ్మ, ప్రధాన కార్యదర్శిగా గంగామణి, ప్రచార కార్యదర్శిగా దేవికనిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకురాలు సత్యక్క, యమున, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి చిరంజీవి, నర్సింలు, సురేష్ తదితరులున్నారు.

సేవా సంస్థకు ఆర్థిక చేయూత

రెంజల్,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన లచ్చింగిరి సాయిలు అనే వ్యక్తి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన కుటుంబం నిరుపేద కుటుంబం అని తెలిసిన వెంటనే మీ కోసం మేము సేవా సంస్థ ప్రతినిధులు అంత్యక్రియల కొరకు 10వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అంతజేసి వారి దాతృత్వాన్ని చాటారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి మీ కోసం మేము సేవా సంస్థ ప్రతినిధి రఘుపతి లక్ష్మణ్ సహాయ, సహకారాలు అందిస్తూ తోడు నీడగా నిలుస్తుండడాన్ని పెద్దలు, ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. వారి సేవలు ఆదర్శ ప్రాయమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అక్లూర్‌లో ఎవరికి సాంఘిక బహిష్కరణ విధించలేదు

● వీడీసీ సభ్యుల వివరణ

వేల్పూర్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామంలో ఎవరికి కూడా సాంఘిక బహిష్కరణ విధించలేదని వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం వారు తెలిపారు. గ్రామానికి చెందిన జైడి రత్న ఓ కుటుంబానికి గ్రామ బహిష్కరణ విధించినట్టు పేర్కొనడం అబద్ధమన్నారు. ఆమె కుటుంబానికి సాంఘీక బహిష్కరణ విధించినట్లయితే గ్రామ కమిటీ దేనికైన సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విషయమై అవసరమైతే అధికారులు తమ గ్రామానికి వచ్చి విచారణ చేపట్టాలని కోరారు.

రథానికి ప్రత్యేక పూజలు



మొక్కుతీర్చుకున్న అన్వేష్‌రెడ్డి

వేల్పూర్,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామశివారు లో సోమవారం జరగనున్న మల్లన్న స్వామి జాతరలో భాగంగా ఆది వారం సాయంత్రం గ్రామంలో ముస్తాబు చేసిన రథం (షిడే)కి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథం ముందు టెంకాయ కొట్టి రంగు రంగుల బంతి పువ్వులతో తయారు చేసిన తోట్లెను రథానికి కట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగే జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

కరపత్రాలను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలు బాల్కొండ నియోజకవర్గం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ఎమ్మెల్యేగా లేకపోనప్పటికీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, మహిళలకు కల్పిస్తున్న పథకాలు, ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తున్నారని, వీటన్నింటీని ప్రజలకు తెలిసే విధంగా ఈ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తామని తెలిపారు.

ఓ పాఠశాలకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న సుందర్

ఆర్మూర్‌రూరల్,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని శ్రీబాషిత పాఠశాలకు బెస్ట్ అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డు లభించినట్లు కరస్పాండెంట్ పోల పల్లి సుందర్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటిలో బ్రెయిన్‌ఫీడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పాఠశాల కరస్పాండెంట్‌కు అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ప్రతీ ఏట జరిగే అవార్డు ప్రదానోత్సవంలో ఈయేడు తమ పాఠశాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రొత్సాహం ఎంతో ఉందన్నారు.

వసతులు లేని వసతి గృహాలు

● చలికాలం ప్రారంభమైనా జాడలేని దుప్పట్లు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు ● ఇబ్బందుల పాలవుతున్న విద్యార్థులు



పగిలిన వసతి గృహం కిటికీల దృశ్యం



బోధన్‌లోని ప్రభుత్వ వసతి గృహం ఇదే..

బోధన్‌రూరల్,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతి గృహలో అడుగడుగునా సమస్యలే దర్శనమిస్తున్నాయి. వసతి గృహల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించకపోవడంతో అందులో ఉండే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. చలికాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు విద్యార్థులకు అవసరమైన వాటిని అందించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. చలితో ప్రజలు గడగడ వణికిపోతున్నారు. వసతి గృహల్లోనే ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పరిస్థితి కడు దయనీయంగా మారింది. వసతి గృహల్లో ఉండే విద్యార్థులకు ఇప్పటి వరకు దుప్పట్లు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభ/త్వ వసతి గృహలో సరైన సౌకర్యాలు లేక తలుపులు, కిటీకిలు సరిగ్గా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. వసతి గృహల్లో ఉన్న విద్యార్థులకు భద్రత కరువైంది. వారిని పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్న వాదనలు వినిపిస్తున్నాయి. బోధన్‌లో మొత్తం 11 వసతి గృహల్లో ఉండగా ప్రతి వసతిగృహంలోనూ సమస్యలే దర్శనమిస్తున్నాయి.

● జాడలేని దుప్పట్లు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు

బోధన్‌లో మొత్తంలో 11 వసతిగృహలు ఉన్నాయి. ఇందులో ఐదు కాలేజీ వసతిగృహలు, రెండు ఎస్సీ వసతిగృహలు, రెండు బీసీ వసతి గృహలు, ఒక ఎస్టీ వసతిగృహం ఉన్నాయి. అలాగే 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు ఎస్సీ మూడు వసతిగృహలు, బీసీ రెండు వసతిగృహలు, ఎస్టీ ఒక వసతిగృహం ఉన్నాయి. చలి కాలం ప్రారంభమైన ఇప్పటి వరకు విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు పంపిణీ చేయలేదు. వసతిగృహల్లోని తలుపులు, కిటికిలు సైతం పగిలిపోయి వాటి ద్వారా చల్లని గాలి గదులోకి వస్తుండడంతో విద్యార్థులు రాత్రి వేళలో చలికి వణికిపోతున్నారు.

● వసతిగృహలపై పట్టింపేదీ.?

బోధన్ డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ వసతిగృహలల్లోని విద్యార్థులపై అధికారులకు పట్టింపు కరువైంది. చలితో అనేక వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉంది. చలి జ్వరాలు, ఇతర రోగాల బారిన ప్రమాదమున్న అధికారులు మాత్రం విద్యార్థుల రక్షణ చర్యలు చేపట్టడం లేదు. అధికారుల తీరు వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. చదువుకునేందుకు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు సరైన వసతులు లేక వసతిగృహలు వెక్కిరిస్తున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి చలికాలంలో విద్యార్థులకు కావాల్సిన దుప్పట్లు, రగ్గులు, మంకీ క్యాప్‌లు, స్వెటర్లు అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

త్వరలోనే దుప్పట్లను పంపిణీ చేస్తాం

ప్రభుత్వ హస్టళ్ల విద్యార్థులకు త్వరలోనే దుప్పట్లను పంపిణీ చేస్తాం. ఇప్పటి వరకు ఇంకా దుప్పట్లు వసతి గృహాలకు చేరుకోలేదు. రాగానే పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. వసతి గృహల్లోని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

\- విఠల్, హాస్టల్ వార్డెన్, బోధన్

వైభవంగా ఆదిమల్లన్నస్వామి జాతర, రథోత్సవం



పడిగెలలో ఆదిమల్లన్నస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

వేల్పూర్,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిమల్లన్న స్వామి జాతర, రథోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదిమల్లన్నకు నైవేద్యాలు సమర్పించే మొక్కులు తీర్చుకునేందుకు పెద్దఎత్తున బారులు తీరారు. గ్రామం నుంచి పెద్ద ఎత్తున బోనాలతో పాటు రంగు రంగుల బంతిపువ్వులతో అందంగా అలంకరించిన షిడే(రథం)ను డప్పువాయిద్యాల మధ్య భక్తులు తాడుతో గుట్ట చుట్టు ప్రదక్షిణ చేశారు. ఆలయం వద్ద సత్యనారాయణ వ్రతాలతో పాటు పుట్టు వెంట్రుకలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా పోలీసులు బందోబస్తు నిర్వహిం చారు. జాతరలో స్థానిక ప్రభుత్వ పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు జాతరలో సెక్యూరిటీలుగా నిర్వహించారు. ఈ జాతరకు పడిగెలతో పాటు చుట్టు పక్కల గ్రామాల జగిత్యాల్, నిర్మల్ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు.

భర్త చేతిలో భార్య దారుణహత్య



శివకళ (ఫైల్)

ముప్కాల్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): ఏడడుగులు తోడుంటానని మూడు ముళ్లు వేసిన ఓ కసాయి భర్త చేతిలో భార్య దారుణహత్యకు గురైన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి ఆర్మూర్‌రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర బిలోలి తాలూకా బీల్కోనికు చెందిన జంగ శివకళ(30) భర్త రాజు గంగారాం రెండేళ్ల క్రితం బదుకుదెరువు కోసం బాల్కొండ మండలం వన్నెల్(బి)లో వ్యవసాయ పనుల కోసం వచ్చి జీవిస్తున్నారు. అన్యోన్యంగా ఉన్న వారి కాపురంలో భర్త మద్యంకు బానిసై తరచు గోడవ పడేవాడు. అయితే భర్త శనివారం మద్యం మాన్పించేందుకు ఆయుర్వేద మందు తగ్గించేందుకు తీసుకెళ్లింది. రాత్రి ఇద్దరు కలిసి భోజనం చేసే నిద్రించగా తెల్లవారే సరికి శివకళ హత్యకు గురైంది. భర్త రాజు గోడ్డలితో బాధి బయట గడియపెట్టి పరిపోయాడు. ఉదయం యాజమాని ఇంటికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో విగతా జీవిగా పడి ఉంది. సమాచారం తెలుసుకున్న ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, బాల్కొండ ఎస్సై నరేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి డెడ్‌బాడిని పోస్టుమార్టం కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. ఆమె తల్లి ఫిరాజీ రాధబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేష్ పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి, డిసెంబరు 8: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన 20 మంది, అమీర్‌నగర్ కు చెందిన 6 మంది బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పంపిణిచేశారు. అనారోగ్యపరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న నిరుపేదలను ఆదుకునే నిమిత్తం బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో బిదిత కుటుంబాలకు సీఎం ఆర్థిక సహాయం అందజేసినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంరిలీఫ్ ఫండ్ మంజూరి చేయించిన బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, స్థానిక బిఆర్ఎస్ నాయకులుకు బాదితులు వారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి, డిసెంబరు 8: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన 20 మంది, అమీర్‌నగర్ కు చెందిన 6 మంది బాదితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం ఆయా గ్రామాల భిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. అనారోగ్యపరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న నిరుపేదలను ఆదుకునే నిమిత్తం బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో బిదిత కుటుంబాలకు సీఎం ఆర్థిక సహాయం అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంరిలీఫ్ ఫండ్ మంజూరి చేయించిన బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, స్థానిక బీఆర్ఎస్ నాయకులుకు బాదితులు వారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సహాయనిధి సేవలకు వరం

మెండోర, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): సీఎం సహయనిధి పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గుండోజి రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సాకాలి సాయన్న ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. చికిత్స చేయించుకున్న ఖర్చులకు సీఎం సహయనిధి ద్వారా ఇప్పించాలని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కు మార్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అందుకు స్పందించిన సునీల్‌కుమార్ సీఎం సహయనిధి ద్వారా చెక్కును మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల మోహన్, మౌలానా, నోముల రాజన్న, ప్రతాప్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడు స్టడీ టూర్‌కు వెళ్లిన వేల్పూర్ ఏఎంసీ

వేల్పూర్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీల పనితీరు స్టడి చేయడానికి ఆదివారం వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వెళ్లారు. వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, అధికారులు ఆధ్వర్యంలో ఏఎంసీ పాలకవర్గం సభ్యులు ప్రత్యేక బస్సులో వెళ్లారు. ఆయా రాష్ట్రాల్లోని ముఖ్యమైన మార్కెట్‌లను సందర్శించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

వెల్కటూర్‌లో సార్గమ్మ మారెమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన



వెల్కటూర్‌లో దేవతల విగ్రహాలకు ఊరేగిస్తున్న భక్తులు

మెండోర, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్కటూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సార్గమ్మ మారెమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సార్గమ్మ మారెమ్మ విగ్రహాలను గ్రామ వీధులగుండా డప్పుచప్పుళ్లతో పోతరాజుల విన్యాసాలతో ఊరేగించారు. అనంతరం దేవతల విగ్రహాలను అంగరంగా వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు

ఏర్గట్లలో మల్లన్న స్వామి బోనాల ఊరేగింపు

ఏర్గట్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన బోనాలు ఆలయం వరకు తీసుకెళ్లి మల్లన్న స్వామికి సమర్పించారు. యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ వద్ద జాతర అన్న ప్రసాదం నిర్వహిస్తున్నామని ఇట్టి ఉత్సవాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వహాకులు కోరారు.

మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవం

కమ్మర్‌పల్లి, డిసెంబరు 8: (ఆంధ్రజ్యోతి)మండలంలోని బషీరాబాద్ గ్రామ శివారులోని దూల గుట్టపై కొలువుదీరిన యాదవులు ఆరాధ్య దైవం మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా 11 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు ఆదివారం మాలధారణతో ప్రారంభమయ్యాయి. ఉదయం పవిత్ర గంగాస్నానం ఆచరించిన గ్రామ యాదవులు గ్రామంలో ఆలయవద్దకు చేరుకోగా ఆలయ అర్చకులు యాదవుసంఘ సభ్యులకు మాలధారణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజుల పాటు ఆలయం వద్ద రోజువారి కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పెద్ద సవంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. తొలిరోజు మాలధారణ కార్యక్రమంలో,యాదవ సంఘం అధ్యక్షుడు గణేష్, కార్యదర్శులు దేవన్న, భూమన్న సభ్యులు హరీష్, బైకాని మహేష్, సుబ్బు, బొగన్న, కులసంఘ పెద్దలు, , యాదవ సంఘాల పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవీపేట,డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నదొడ్డి ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఇటీవల ఆన్‌లైన్‌లో జరిగిన యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలలో మండల అధ్యక్షుడిగా ఎన్నికైన చిన్నదొడ్డి ప్రవీణ్ కుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాంచందర్, విజయ్, ఎస్‌కే బాబు, ఈశ్వర్ రెడ్డి, మహేందర్ గౌడ్ తదితరులున్నారు.

ఏర్గట్లలో కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలు బాల్కొండ నియోజకవర్గం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఎమ్మెల్యేగా లేకపోనప్పటికీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, మహిళలకు కల్పిస్తున్న పథకాలు, ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తున్నారని, వీటన్నింటీని ప్రజలకు తెలిసే విధంగా ఈ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, గడ్డం జీవన్, బద్ధం లింగారెడ్డి, పాల్గొన్నారు.

బోరుమోటారు మంజూరు



వాడిలో బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

వేల్పూర్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం వాడి గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ ద్వారా ఎస్‌డీఎం నిధులు మంజూరైనట్లు గ్రామాభివృద్ధి కమిటఈటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గత కొంత కాలంగా గ్రామంలోని పలు వీదుల్లో తాగునీటి సమస్య తీవ్రం కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు సునీల్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన సునీల్‌రెడ్డి ఎస్‌డీఎం నిధులతో మంజూరు చేశారు. ఆ నిధులతో బోరు వేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తాగునీటి సమస్య తీర్చినందుకు ముత్యాల సునీల్‌కుమార్‌కు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవం



ప్రజాపాలన విజయోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముప్కాల్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఏడాది పూర్తయినందున ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బూత్‌ల వారీగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవింద్‌పేట్‌లో మల్లన్నస్వామి జాతర

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివార మల్లన్నస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయం వేణుగోపాల ఆలయం నుంచి రథం(షిడే)ను అందంగా అలంకరించి పూజలు నిర్వహించి గ్రామంలోని వీధులగుండా ఊరేగించి గ్రామశివారులోని మల్లన్నస్వామి ఆలయం వరకు తీసుకువెళ్ళి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు అగ్నిగుండం నుంచి నడిచి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మహిపాల్, మాజీఎంపీటీసీ రాజ్‌కుమార్, మాజీఉపసర్పంచ్ బండమీది గంగాధర్, వీడీసీసభ్యులు, గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1998 -99పూర్వవిద్యార్థులు

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని విజయ్ హైస్కూల్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆతీయ సమ్మేళనం నిర్వహించారు. 1998-99 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 25ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు ప్రిన్సిపాల్ కవిత దివాకర్, ఉపాధ్యాయులు ఓంప్రకాష్, పిలిప్స్, దుర్గాప్రసాద్, అజిత్‌రెడ్డి, పద్మిణి, అరుణ, లక్ష్మీ, అరుంధతిలతో పాటు విజయ్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు విద్యాసాగర్‌రెడ్డి, అమరవీర్, కరాటే భోజన్న, పూర్వవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్మారం జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అపూర్వం.. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

డిచ్‌పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): 18 సంవత్సరాల తర్వాత ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఒకేచోట కలిసి సందడి చేశారు. అప్పుడు బోధించిన ఉపాధ్యాయులతో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకోవడం మరుపురాని ఘటనగా మిగిలిపోయింది. 2006-07 సంవత్సరంలో పదో తరగతి విద్యాభ్యాసం చేసిన 80 మంది విద్యార్థిని విద్యార్థులు ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాలలో అపూర్వ సమ్మేళనానికి హాజరైన విద్యార్థుల ఆనందానికి అవదులు లేవు. ఒకచోట చదువుకున్న విద్యార్థులు కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా, మరికొందరు ఇంజనీర్లుగా, పెళ్లిళ్ల చేసుకొని ఇళ్ల వద్దే స్థిరపడ్డారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుడు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులంతా కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధ్యమని 2006-07 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఒకచోట చేరి అందరూ కలుసుకునేలా చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం తాను ఎన్నటికి మర్చి పోలేనన్నారు. మరో ఉపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల తర్వాత తాము ఒకచోట చేరి ఉత్సాహంగా గడుపుతామని ఊహించలేదని విద్యార్థులు చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తును ఆస్వాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారి, లక్ష్మి, లలిత, గంగాధర్, వినోదిని, విద్యార్థులు పృథ్వి, సుజిత్, రాము, మహేష్, సంతోష్, నగేష్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయురాలు లక్ష్మి

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్‌కు ఎంపిక



రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్‌కు ఎంపికైన నవీపేట విద్యార్థిని ఇందుప్రియ

నవీపేట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఇందుప్రియ రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్‌కు ఎంపికైందని పాఠశాల కరస్పాండెంట్ హన్మాండ్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం ముగిసిన జిల్లా సైన్స్‌ఫేయిర్‌లో పాఠశాల నుంచి నాలుగు ప్రాజెక్టులను ప్రదర్శించగా జిల్లా స్థాయిలో అవార్డులు వచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఇందుప్రియ రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్న తమ పాఠశాలకు చెందిన విద్యార్థులను డీఈవో అశోక్ అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అశోక్, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.



సైన్స్‌ఫేయిర్‌లో పాల్గొన్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో అశోక్



బోధన్‌లోని ప్రభుత్వ వసతి గృహం

ఫోకస్



ఇంటి నుంచి తెచ్చుకున్న దుప్పట్లు కప్పుకున్న విద్యార్థులు

వసతి గృహాలపై పట్టింపేదీ?

● సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులు ● దుప్పట్లు, స్వెటర్లు అందించకపోవడంతో ఇబ్బందులు

బోధన్‌రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతి గృహాల్లో అడుగడుగునా సమస్యలే దర్శనమిస్తున్నాయి. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించకపోవడంతో అందులో ఉండే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. చలికాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు అవసరమైన వాటిని అందించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. చలితో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. వసతి గృహాల్లోనే ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పరిస్థితి కడు దయనీయంగా మారింది. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఇప్పటి వరకు దుప్పట్లు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభ/త్వ వసతి గృహలో సరైన సౌకర్యాలు లేక తలుపులు, కిటీకిలు సరిగ్గా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు భద్రత కరువైంది. వారిని పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్న వాదనలు వినిపిస్తున్నాయి. బోధన్‌లో మొత్తం 11 వసతి గృహాల్లో ఉండగా ప్రతీ వసతి గృహంలోనూ సమస్యలే దర్శనమిస్తున్నాయి.

● జాడలేని దుప్పట్లు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు

బోధన్‌లో మొత్తంలో 11 వసతిగృహాలు ఉన్నాయి. ఇందులో ఐదు కాలేజీ వసతిగృహాలు, రెండు ఎస్సీ వసతిగృహాలు, రెండు బీసీ వసతిగృహాలు, ఒక ఎస్టీ వసతిగృహం ఉన్నాయి. అలాగే 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు ఎస్సీ మూడు వసతిగృహాలు, బీసీ రెండు వసతిగృహాలు, ఎస్టీ ఒక వసతిగృహం ఉన్నాయి. చలి కాలం ప్రారంభమైన ఇప్పటి వరకు విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు పంపిణీ చేయలేదు. వసతిగృహాల్లోని తలుపులు, కిటికీలు సైతం పగిలిపోయి వాటి ద్వారా చల్లని గాలి గదుల్లోకి వస్తుండడంతో విద్యార్థులు రాత్రి వేళలో వణికిపోతున్నారు.

● పట్టించుకోని అధికారులు

బోధన్ డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ వసతిగృహాల్లోని విద్యార్థులపై అధికారులకు పట్టింపు కరువైంది. చలితో అనేక వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉంది. చలి జ్వరాలు, ఇతర రోగాల బారిన ప్రమాదమున్న అధికారులు మాత్రం విద్యార్థుల రక్షణ చర్యలు చేపట్టడం లేదు. అధికారుల తీరు వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. చదువుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు సరైన వసతులు లేక వసతి గృహాలు వెక్కిరిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చలి కాలంలో విద్యార్థులకు కావాల్సిన దుప్పట్లు, రగ్గులు, మంకీ క్యాప్‌లు, స్వెటర్లు అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.



పగిలిన వసతి గృహం కిటికీలు

● త్వరలోనే దుప్పట్లను పంపిణీ చేస్తాం..
- విఠల్, హాస్టల్ వార్డెన్, బోధన్

ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులకు త్వరలోనే దుప్పట్లను పంపిణీ చేస్తాం. ఇప్పటి వరకు ఇంకా దుప్పట్లు వసతి గృహాలకు చేరుకోలేదు. రాగానే పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. వసతి గృహాల్లోని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష

భక్తి



మద్నూర్‌లో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ప్రముఖులు



అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు

మద్నూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్వామియే శరణమయ్యప్ప అయ్యప్ప దైవమే శరణమయ్యప్ప శరణు ఘోష మండల కేంద్రంలో మార్మోగింది. మద్నూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 33 సమష్టి మహా పడిపూజ కార్యక్రమాన్ని శనివారం రాత్రి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి బాన్సువాడ. ఎల్లారెడ్డి, బిచ్కుంద, ఉమ్మడి మద్నూర్, పిట్లం మండలాల నుంచి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. జుక్కల్ శాసనసభ్యుడు తోట లక్ష్మీకాంతరావు అయ్యప్ప పడి పూజలో పాల్గొని అయ్యప్పల నుద్దేశించి మాట్లాడారు. అయ్యప్ప దీక్ష ఒక పవిత్రమైన కార్యమని పేర్కొన్నారు. పరమ పవిత్రమైన కార్తీక మాసంలో ఏ గ్రామంలో చూసిన అయ్యప్ప స్వాములతో కలకలలాడుతు న్నాయని, ఎక్కడ విన్న అయ్యప్ప శరణు ఘోష మార్మోగు తోందని గుర్తు చేసుకున్నారు. అయ్యప్ప సన్నిధానంలో మాల ధారణలో ఉన్న భక్తులు నిత్యం అయ్యప్ప స్వామి పూజలు నిమగ్నం కావడం వల్ల అయ్యప్ప దీక్ష స్వీకరించడం వల్ల సమాజం లోని కులమత బేదాలు పేద ధనిక తారతమ్యాలు కనిపించవ ని, దీక్ష సమయంలో ఉపవాసం ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు విశ్రాంతి లభిస్తుందని, దీనివల్ల ఆరోగ్య మెరుగుపడుతుందని గుర్తుచేశారు. ఉపవాసాల వల్ల రక్తం జీర్ణవ్యవస్థ శుద్ధి అవుతాయని శరీరంలో స్థాయికి మించి కొవ్వు కరుగుతుందని అన్నారు. మనసును దుష్ట తలంపుల నుంచి ప్రాపంచిక ఆందోళన నుంచి దూరం చేసుకోవచ్చని పాదరక్షలు లేకుండా నడవటం వల్ల భూమిలోని అయస్కాంత ప్రభావం శరీరంలోని అన్ని భాగాలను ప్రభావితం చేస్తుందని గంధం, కుంకుమ, విభూతి, తులసి మాలధారణ, వల్ల నాడీ వ్యవస్థ బాగా పనిచేస్తుందని శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించుకోవచ్చని పేర్కొన్నారు. వారిలో మార్పు వస్తుందని అన్నారు. తమలో చెడు వ్యసనాలను దూరం చేసుకోవచ్చని సూచించారు.

క్రీడా సమాచారం!!



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పోటీలకు పలువురి ఎంపిక

కామారెడ్డిటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 30 సంవత్సరాల నుంచి 80 సంవత్సరాలలోపు వారికి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్స్, త్రో, జంప్ వంటి క్రీడల్లో పలువురు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నవీన్ తెలిపారు. ఎంపికైన వారిలో లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌కుమార్, అనిల్, అతీకుల్లా, చంద్రశేఖర్, నరేష్, మహేందర్‌చారి, నవీన్, రాజేందర్, సతీష్, నరేష్‌రెడ్డి, కృష్ణ, నరేందర్, రవి, అనిల్‌కుమార్, రాజేందర్, రవీందర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

సీనియర్ కబడ్డీ పోటీలకు సంగెం విద్యార్థి..

గాంధారి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు మండలంలోని పేట్‌సంగెం జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని నేనావత్ సుచరిత ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి తెలిపారు. ఈ నెల 5న జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరించిందని తెలిపారు. 10 వరకు హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటుందని తెలిపారు.

టీయూలో వైఫై రాక విద్యార్థుల ఇబ్బందులు

● పట్టించుకోని వర్సిటీ అధికారులు

డిచ్‌పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో గత ఆరు నెలలుగా వైఫై కనెక్షన్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వసతి గృహాలతో పాటు గ్రంథాలయంలో కూడా వైఫై సౌకర్యం అధికారులు కల్పించక పోవడంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. విద్యార్థులు మూడు మాసాలుగా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరికి సంబంధిత శాఖ అధికారులకు వైఫై కనెక్షన్ కోసం వినతిపత్రాలు సమర్పించిన బుట్ట దాఖలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు శ్రీనునాయక్ ఆరోపించారు. అంతేకాకుండా విశ్వ విద్యాలయంలో సీసీ కెమెరాలు పనిచేయక పోవడం వల్ల తాము తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని యూనివర్సిటీ అధికారులకు సీసీ కెమెరాలు బాగు చేయాలని వినతిపత్రాలు ఇచ్చినా బుట్టదాఖలు చేస్తున్నారని వాపోయారు.




వర్సిటీలో వైఫై సౌకర్యం కల్పించాలి..

తెలంగాణ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు పోటీ పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో వైఫై సౌకర్యం కల్పించడం యూనివర్సిటీ అధికారుల బాధ్యత. అధికారులకు సదుపాయం కోసం వినతిపత్రం సమర్పించినా ఆ సమస్య పరిష్కరించకపోవడం సరైంది కాదు. వైఫై సౌకర్యం కల్పించకపోతే ఆందోళనకు సిద్ధమవుతాం. - శౌర్య, విద్యార్థి

ఆంధ్రజ్యోతి పరిశీలన



వైఫై లేక గ్రంథాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు




టీయూలో పనిచేయని వైఫై సర్వీస్ రూమ్



గ్రంథాలయం

వైఫై సౌకర్యం కల్పించకపోవడం బాధాకరం..

విశ్వవిద్యాలయంలో చదువుతున్న పేద విద్యార్థులకు వైఫై సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలి. గత కొన్ని రోజులుగా వైఫై సౌకర్యం లేక ఆన్‌లైన్ క్లాసులు వినలేకపోతున్నాం. - సోని, విద్యార్థి





అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలి..

తెలంగాణ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయంలో వైఫై సౌకర్యం లేక గత కొంతకాలంగా ఇక్కట్లు పడుతున్నాం. అధికారులకు ఎన్నిమార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. అధికారులు విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. వైఫై సదుపాయం వల్ల విద్యార్థులకు పోటీ పరీక్షల్లో చదివేందుకుఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.
- రాజేంద్ర కుమార్ , విద్యార్థి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

'పెన్షనర్స్ డేను విజయవంతం చేయండి'

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఈనెల 17న జాతీయ పెన్షనర్స్‌డే సందర్భంగా నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెన్షనర్స్ డేను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు తెలిపారు. ఆదివారం మల్లుస్వరాజ్యం ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన జిల్లాకార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్స్‌డే సందర్భంగా 2రోజులపాటు ఆటల పోటీలను రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షన్ అనేది ప్రాథమికహక్కుగా గుర్తించిన దినంగా డిసెంబర్ 17న దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పెన్షన్ అనేది ప్రమాదంలో పడిందని దాన్ని కాపాడుకోవడం కోసం పెద్దఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 17న ఉదయం 10.30లకు రిటైర్డ్ ఉద్యోగులంతా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

దిల్‌రాజును కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



దిల్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాజరెడ్డి

నిజామాబాద్‌కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన దిల్‌రాజును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ధర్పల్లికి 108 అంబులెన్స్ కేటాయింపు



ధర్పల్లికి చేరుకున్న అంబులెన్స్

ధర్పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ధర్పల్లి మండల కేంద్రానికి ఆదివారం నూతనంగా 108 అంబులెన్స్‌ను కేటాయించినట్లు మండల వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సర్వీస్ కావాలంటే సిరికొండ, ఇందల్వాయి, డిచ్‌పల్లి అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేవని ప్రస్తుతం ధర్పల్లికి ప్రత్యేకంగా 108 అంబులెన్స్ కేటాయించడం జరిగిందన్నారు. దీంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్‌ను ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం

ధర్పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ధర్పల్లి మండల కేంద్రంలో గల బీసీ కాలనీలో 10 క్వింటాళ్ల మేర దాచి ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సివిల్‌సప్లై అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రేషన్‌బియ్యం అక్రమదందాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

'ఎల్లన్న స్మారక సభను విజయవంతం చేయండి'

ధర్పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు పిట్ల ఎల్లన్న 34వ స్మారక సభను విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్క్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని రేకులపల్లి గ్రామంలో ఎల్లన్న స్మారకసభకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. పేదింటిలో పుట్టిన ఎల్లన్న శ్రమజీవుల రాజ్యం కోసం రైతు కూలీ సంఘం నాయకుడిగా అనేక పోరాటాలు చేశారని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్య భారతంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 16న గడ్కోల్‌లో జరిగే ఎల్లన్న స్మారక సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగాధర్, లక్ష్మణ్, దాసు, భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

'చలో అసెంబ్లీని విజయవంతం చేయండి'



సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్‌అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి కర్క. గణేష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఎన్ఆర్ భవన్ కోటగల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్‌పాయిజన్ సంఘటనలతో పాటు ఆత్మహత్యలు జరుగుతున్నాయని వీటిని వెంటనే నియంత్రించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, రీయంబర్స్‌మెంట్, మెస్, కాస్మొటిక్ చార్జీల బకాయిలను వెంటనేవ ఇడుదల చేయాలన్నారు. పీజీ మరియు డిగ్రీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో అసంపూర్ణ భవన నిర్మాణాలను, గురుకుల సంక్షేమ వసతి గృహాలకు సొంత భవన నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న చేపట్టిన ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అనీల్, మహిపాల్, నసీర్, రెహాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన దత్త జయంతి ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అతిప్రాచీన దేవాలయమైన సంత్ ఆచార్య దత్త మందిరంలో దత్త జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామికి అభిషేకం నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రోచ్చరణలతో గణపతి గౌరీ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన పూజలు నిర్వహించారు. ఆలయంలోని ధ్వజస్తంబం వద్ద అర్చకులు మనోహర మహారాజ్, మాదవ్‌లు ప్రత్యేకపూజలు నిర్వహించి ధ్వజారోహన చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం చుట్టూ అర్చకులు దేవతా మూర్తులను మంత్రాలతో ఆహ్వానం చేశారు. ఈ కార్యక్రమంలో పండితులు యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మందలించినందుకు
ఉపాధ్యాయురాలిపై ఫిర్యాదు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదువుతున్న విద్యార్థినిని అందరిలా బాగా చదవాలని గట్టిగా మందలించిన ఉపాధ్యాయురాలిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది. నగరంలోని దుబ్బలోని ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినికి అందరిలాగే ఇచ్చిన హోంవర్క్ చేయనందుకు క్లాస్‌టీచర్ మందలించడం వివాదాస్పదమైంది. పదో తరగతి కావడంతో విద్యార్థిని చదువు విషయంలో చొరవ తీసుకున్న క్లాస్ టీచర్ హోంవర్క్ చేయనందుకు ఓ దెబ్బ వేయగా దాన్ని సీరియస్‌గా తీసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు శనివారం పాఠశాలకు వెళ్లి గొడవ చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై విద్యార్థిని తల్లిదండ్రులకు సదరు ఉపాధ్యాయురాలు క్షమాపణ చెప్పినా వారు ససేమిరా అంటూ పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కడం విద్యాశాఖలో చర్చకు దారితీసింది. తాను చదువులో కొంత వెనుకబడి ఉన్న విద్యార్థినిని బాగుచేయాలనే ఉద్దేశ్యంతో చెప్పానే తప్ప తనకు విద్యార్థినికి మధ్య ఎలాంటి గొడవ లేదని సదరు ఉపాధ్యాయురాలు చెబుతుండగా తమ కూతురు బాగుకోసమే ఉపాధ్యాయురాలు చొరవ తీసుకుందనే ఆలోచన తల్లిదండ్రులు చేయకపోవడం గమన్నార్హం. పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను మందలించడం పరిపాటే అయినా తల్లిదండ్రులు ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవడం కొసమెరుపు.

వ్యాయామవిద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

సుభాష్‌నగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లాకేంద్రంలోని సంస్థ కార్యాలయంలో అధ్యక్షుడు గోపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రాజేశ్వర్, ఉపాధ్యక్షులు పావని, సుశీల, సంయుక్త కార్యదర్శులుగా ప్రతిభ, సౌజన్య, రాజ్‌కుమార్‌రెడ్డి, గంగాదాస్ ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా శ్రీనివాస్, సంతోషి, శ్యామల, కల్పన, సునీల్, నాగేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నివేదిక ఎజెండాలో ఉన్న అంశాలను, వ్యాయామ విద్య అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు, వ్యాయామ ఉపాధ్యాయుల అభ్యున్నతి కోసం చేసే కార్యక్రమాలు, తదితర అంశాలను సభ్యులు చర్చించారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

ఎస్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఎస్‌టియు 78వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధర్మేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్రనాయకులకు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్‌ను రద్దు చేయడం, 317 జీవో బాధితులకు సొంత జిల్లాలకు పంపడం, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యూలర్ చేయడం తదితర సమస్యలను రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఎస్‌టీయూ ముందుంటుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలతోపాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీరితో పాటు నాయకులు శ్రీనివాస్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ప్రదర్శనకు సిరికొండ విద్యార్థి ప్రాజెక్టు ఎంపిక

సిరికొండ, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో మూడురోజుల పాటు జరిగిన ఇన్స్‌పైర్ ప్రదర్శనలో సిరికొండ మండలానికి చెందిన విద్యార్థి సుశాంత్ రూపొందించిన ప్రాజెక్టు ఎంపికైంది. ఫార్మింగ్ విత్ సోలార్ ట్రాక్టర్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.నర్సయ్య తెలిపారు.



నూతనంగా ఎన్నికైన కమిటీ

మాదిగ జేఏసీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఖిల్లా, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ మాదిగ జేఏసీ జిల్లా నూతన కమిటీని ఆదివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఎన్నుకున్నారు. మాదిగ జేఏసీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాదిగ జేఏసీ జిల్లా ఇన్‌చార్జిగా మోతె భూమన్న మాదిగ, అధికార ప్రతినిధిగా మల్లాని శివమాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంగరాల రాజేశ్వర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయిని జోసఫ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడిగా బుచ్చపల్లి దేవయ్య మాదిగ, ప్రకాశ్ మాదిగతో పాటు కార్యవర్గ సభ్యులుగా నరేష్, రాములు, పోశెట్టి, చిరంజీవి, రాజేష్, ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు. జిల్లా మహిళా విభాగం కన్వీనర్‌గా బాయికాడి లక్ష్మిని ఎన్నుకున్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రగతినగర్‌లోగల ఇస్కాన్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగర సంకీర్తన నిర్వహించారు. హరే హరే కృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే.. గోవిందా హరి గోవిందా... శ్రీకృష్ణ లోలా గోవిందా... అంటూ భక్తి పాటలు పాడుతూ భజనలు చేస్తూ పూర వీధుల గుండా నగర సంకీర్తన చేశారు. అనంతరం ప్రగతి నగర్‌లోని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయం ఆరాధన చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఇస్కాన్ భక్తులు పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చిని సందర్శించిన కేంద్ర మాజీ మంత్రి

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సీఎస్ఐ చర్చిని క్రిస్మస్ వారోత్సవాల సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి వేణు గోపాలచారి సందర్శించారు. ఆదివారం చర్చి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నుడా చైర్మన్ కేశవేణు తదితరులు చర్చిని సందర్శించారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జార్జ్ ప్రెసిబిటర్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ప్రకాష్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 9వ డివిజన్‌లో యాదవ సంఘంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పాల్గొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ఏడాదిలోనే ఇచ్చిన హామీలలో 90 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్, బీజేపీలు కుమ్మక్కై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన విక్కీయాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఖుద్దూస్, రత్నాకర్, విక్కి యాదవ్, రాంభూపాల్, జావిద్ అక్రమ్, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వ్యక్తి దారుణ హత్య

ఖిల్లా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగరంలోని మిర్చీ కంపౌండ్‌లో యూసుఫ్ (45) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన యూసుఫ్ మరో ఇద్దరితో కలిసి మిర్చీ కంపౌండ్‌లో ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం వద్ద రాత్రివేళలో నిద్రిస్తు ఉంటారు. ఆదివారం ఉదయం యూసుఫ్ దారుణ హత్యకు గురయ్యాడు. యూసుఫ్‌ను గొంతుకోసి హతమార్చినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ యజమాని పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి, ఎస్సై మొగులయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. యూసుఫ్‌తో పాటు నిద్రించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

దొంగతనానికి పాల్పడిన నిందితుల అరెస్టు

డిచ్‌పల్లి, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుద్దపల్లి, ఖిల్లా డిచ్‌పల్లి వద్దగల సెల్‌టవర్‌ల జనరేటర్ల నుంచి డీజిల్‌ను దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. ఇందల్వాయి మండలానికి చెందిన తిర్మన్‌పల్లి గ్రామస్తులు మహమ్మద్ సమీర్, కలిగోట్ సాకలి కార్తిక్ మరొక మైనర్‌తో కలిసి డిచ్‌పల్లి మండలం, ఇందల్వాయి మండలం, జక్రాన్‌పల్లి మండలం, సదాశివనగర్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోని సెల్‌టవర్ల జనరేటర్ల నుంచి డీజిల్ దొంగతనంచేసి అమ్ముకునేవారని, నాలుగు మండలాల్లో కలిపి 900లీటర్ల డీజిల్ దొంగతనం చేసినట్లు తెలిపారు. వీరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

సిరికొండ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గిరిజన నాయకులు క్షీరాభిషేకం చేశారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసి ఏడాది అవుతున్న సందర్భంగా ప్రజలు కోరినట్లు ప్రజాపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఏడది కాలంలో రైతు రుణమాఫీ చేసి రుణవిముక్తి చేశారని బాల్‌రాజ్ నాయక్, మాజీ జెడ్పీటీసీ మాన్‌సింగ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు భూపతి మాట్లాడారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలు గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

జిల్లాలోని సమస్యలు సభ దృష్టికి తీసుకెళ్తాం

(ఐదవ పేజీ తరువాయి)

నిధులను కేటాయిస్తున్నారు. మిగతా నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదు. పెండింగ్ ప్రాజెక్టులకు, పెండింగ్ పనులకు నిధులను ఇవ్వడంలేదు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ప్రొటోకాల్‌ను పాటించడంలేదు. ఎమ్మెల్యేలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడంలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన నేతలే ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతున్నారు. ఈ అంశాలన్నీ సభ దృష్టికి తీసుకువెళ్తాం. ఆర్మూర్ నియోజకవర్గానికి నిధులను కేటాయించాలని కోరుతాం. రోడ్లు, పాఠశాలలు, మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను. నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వరకు ప్రధాన రోడ్డుకు సంబంధించిన అనుమతులు, నిధులపై సభలో మాట్లాడుతా.

నియోజకవర్గ అభివృద్ధి, యూనివర్సిటీ సమస్యలపై మాట్లాడుతా..



● డాక్టర్ భూపతిరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే

నియోజకవర్గంలోని ప్రధాన అంశాలపై అసెంబ్లీలో మాట్లాడుతా. సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్తా. తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతాం. జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టుకు బదులు డ్రైపోర్ట్‌ను ఏర్పాటు చేయాలని కోరనున్నాం. నిజామాబాద్ నగరం చుట్టూ రింగ్ రోడ్ ఏర్పాటును పరిశీలించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా. గుండారం వద్ద పారిశ్రామిక పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరనున్నాం. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని, రోడ్లు పనులు, ఇతర సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం.

నగర అభివృద్ధి, నిధుల కొరతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

● ధన్‌పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ నగరంలోని సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా. నగరానికి కావాల్సిన నిధులు ఇవ్వాలని కోరుతా. ఇతర నియోజకవర్గాల మాదిరిగానే నిజామాబాద్ నగరానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేయాలని, నిజామాబాద్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని సభలో మాట్లాడుతా. నిజామాబాద్ లో బస్టాండ్ లేక ప్రజలు ఎదుర్కొంటున్నారు. కొత్త బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టాలని చర్చిస్తా. ఖిల్లా దేవాలయాన్ని పర్యాటక స్థలంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా. నిజామాబాద్‌లో కబ్జాకు గురైన రామర్తి, బొందం చెరువుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా. ఇందిరమ్మ పథకం కింద నియోజకవర్గంలో పేదలకు భూములు లేకపోవడంతో ప్రభుత్వమే స్థలాలను కేటాయించాలని కోరుతా.

అర్హుల ఎంపికకు పకడ్బందీగా సర్వే!

(ఐదవ పేజీ తరువాయి)

పేద వర్గాలకు అవకాశం కల్పిస్తారు. వికలాంగులు, ఒంటరి మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్లకు కూడా ఇళ్లను మంజూరుచేస్తారు. మంజూరైన ఇళ్లను నిర్మాణం అయ్యేంతవరకు ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ ద్వారా పర్యవేక్షిస్తారు. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిర్మాణం అయ్యేలా చూస్తారు. ఇందిరమ్మ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు 5లక్షల రూపాయలను మూడు విడతల్లో మంజూరు చేయడంతోపాటు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరుగకుండా ఉండేందుకే ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్‌ను ఈ కొత్త యాప్‌లో వినియోగిస్తున్నారు. జిల్లాలో ఈ పథకం కింద నియోజకవర్గానికి 3500 ఇళ్లను మొదటి విడతలో మంజూరు చేశారు. ఇందిరమ్మ యాప్ ద్వారా ప్రజాపాలనలో ఇళ్లకోసం దరఖాస్తులు చేసిన వారి వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత నియోజకవర్గాల వారిగా ఈ ఎంపికను పూర్తి చేయనున్నారు. అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ పథకం కింద ఎంపిక చేయనున్నారు. ప్రతీ నియోజకవర్గంలో మంజూరైన ఇండ్లకు అనుగుణంగా ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ లబ్ధిదారులను మొదటి విడతలో ఎంపిక చేస్తారు. జిల్లాలో మొదలైన ఈ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను మండల స్థాయిలో ఎంపిడివోలు, తహశీల్దార్లు పర్యవేక్షిస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలో సర్వే కొనసాగే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే ఒక పిడితోపాటు ఒక ఈఈ, ఇద్దరు ఏఈలను నియమించింది. వీరితోపాటు ఇతర స్టాఫ్‌ను కూడా నియామకం చేసింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యేలోపు గృహనిర్మాణశాఖకు పూర్తిస్థాయి ఉద్యోగులను నియమించనున్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొదలైందని ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేస్తామని తెలిపారు.